## చెరుకు పంట సాగుచేయాలి



చెరుకు పంటను పరిశీలిస్తున్న మాణిక్యరెడ్డి

చిలిపిచెడ్, మార్చి 18: రైతులు వరినే కాకుండా చెరుకు పంటను సాగుచేయాలని సంగారెడ్డి గణపతి షుగర్ ఫ్యాక్టరీ డిప్యూటీ మేనేజర్ మాణిక్యరెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని గుజిరి తండా, చండూర్, బద్రియ తండాలో సాగు చేస్తున్న చెరుకు పంటను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో వరి సాగు చేసే బదులు చెరుకు సాగు చేస్తే చాలా లాభాలు ఉంటాయన్నారు. చెరుకు సాగు చేసే రైతులకు ఆడవి జంతువుల రక్షణకు విద్యుత్ సోలార్, విత్తనాల కోసం మొలకలు, ఎరువు బస్తాలు అందిస్తామన్నారు. ఆయన వెంట చిలిపిచెడ్ మండల ఫీల్డ్ ఆఫీసర్ తిరుమల్ రెడ్డి, రైతులు నర్సింహులు, రాజు నాయక్, బన్సీలాల్, కిషన్ నాయక్, గోపాల్‌నాయక్, సర్వన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్

చిన్నశంకరంపేట, మార్చి 18: కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడపిల్లలకు వరం లాంటిదని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తెలిపారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 52మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 15మందికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

## ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



వీల్‌చైర్స్ అందజేస్తున్న ఎంఈవో వెంకటేశం

పెద్దశంకరంపేట,మార్చి18: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలని ఎంఈవో వెంకటేశం అన్నారు. మంగళవారం భవిత కేంద్రంలో సమగ్ర శిక్షా ఆలిమ్ కో ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఏటా మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సర్వే చేయించి, ఉపకరణాలు, వీల్‌చైర్స్, వినికిడి యంత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. భవిత కేంద్రంలో విద్యను అభ్యసించడానికి వచ్చిన విద్యార్థులకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌తో పాటు స్టైఫండ్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గురువారం విద్యార్థులకు ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ ప్రసన్నలక్ష్మి, రవికిరణ్, రాజు, సంపత్‌రెడ్డి, సంగమేశ్వర్ తదితరులున్నారు.

## వెంటనే రెండు డీఏలు విడుదల చేయాలి



సభ్యత్వ నమోదును అందజేస్తున్న టీఎన్జీవో నాయకులు

మెదక్, మార్చి 18 (నమస్తే తెలంగాణ): ఉద్యోగులకు బకాయీ పడ్డ నాలుగు విడతల డీఏల్లో రెండింటిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం టీఎన్జీవో భవన్‌లో పంచాయతీ కార్యదర్శుల ఫోరం బాధ్యుడు సంతోష్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా రావాల్సిన డీఏల పెరుగుదల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినికి రాజ్‌కుమార్ తో కలిసి పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరణ కాపాడిన ఉద్యోగులకు సభ్యత్వ నమోదు అందజేశారు. సమావేశంలో టీఎన్జీవో తూప్రాన్ యూనిట్ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, రాకేశ్, లింగప్ప, రవి, రజిత, రమేశ్, నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బీసీలకు పెద్ద పీట వేయడం గర్వకారణం

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గంగారాం



సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు గంగారాం

రామాయంపేట, మార్చి 18: అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్టీలన్నీ ఆమోదించడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారాం అన్నారు. మంగళవారం రామాయంపేటలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, సీపీఐలు బీసీ బిల్లును ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రామాయంపేట మండల అధ్యక్షుడు నరేశ్, శ్రీశైలం, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కుమ్మరి కుమార్, పోచమ్మల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడు మృతి



రాజిరెడ్డి(ఫైల్)

నిజాంపేట, మార్చి 18: కల్వకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాజిరెడ్డి (53)కు రెండు రోజుల క్రితం గుండెపోటు వచ్చింది. దీంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు కుటుంబసభ్యులు తరలించారు. ఈ మేరకు చికిత్స పొందుతున్న రాజిరెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. రాజిరెడ్డి మృతి చెందడం బాధకరమని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



నిజాంపేట, మార్చి 18: మండలంలోని నస్కల్‌లో రూ.3 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మాజీ ఎంపీపీ సిద్ధిరాములు మంగళవారం ప్రారంభించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో దోమల బెడద, కాలువలో చెత్తా చెదారం పేరుకుపోవడం వంటి సమస్యలు ఏర్పడవన్నారు. ఆయనతో గ్రామస్తులు లక్ష్మాగౌడ్, ఎల్లంగౌడ్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు అండ

### - ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



నర్సాపూర్ క్యాంపు కార్యాలయంలో చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



కౌడిపల్లి మండలం కొట్టాలలో బెంది రాజును పరామర్శిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, మార్చి 18: సీఎంఆర్ఎఫ్ పేదలకు అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వెల్లడించారు. మంగళవారం నర్సాపూర్‌లోని క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. మండలంలోని అహ్మద్‌నగర్‌కు చెందిన లకావత్ శారదకు మంజూరైన రూ.60 వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామాగౌడ్, మధుకర్‌రెడ్డి, రాములు, శంకర్, అంబర్ సింగ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

### అంజన్న దయతో అందరు బాగుండాలి

కౌడిపల్లి, మార్చి18: ఆంజనేయ స్వామి దయతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని కొట్టాల గ్రామంలో నిర్మించిన ఆలయంలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఎమ్మెల్యే దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన బెంది రాజుగౌడ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ రాజునాయక్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్‌గుప్తా, బీఆర్ఎస్ అధ్యక్షుడు సార రామగౌడ్, మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్, నాయకులు ఉన్నారు.

# తాగునీటి కోసం ఇంటింటికీ భగీరథ

- ఎల్ఆర్ఎస్‌ను 31లోగా చెల్లిస్తే రిబేట్ ఇస్తాం
- కలెక్టర్ రాహుల్‌రాజ్
- వార్డులను పర్యటించిన కలెక్టర్



రామాయంపేట ఒకటో వార్డులో పరిశీలిస్తున్న కలెక్టర్



తాగునీటి సమస్యపై వివరాలు అడుగుతున్న కలెక్టర్

రామాయంపేట, మార్చి 18: జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథతో ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. మంగళవారం రామాయంపేటలో పర్యటించారు. పురపాలిక కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. పట్టణంలోని ఒకటో వార్డులోకి వెళ్లి నల్లా కనెక్షన్లను పరిశీలించారు. వార్డు ప్రజలను సమస్యలపై వివరాలడిగి తెలుకున్నారు. మండల, పట్టణ వ్యాప్తంగా తాగునీటి సమస్యలు లేకుండా తగిన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ కట్టుకునే వారు ఈనెల 31వ తేదీ లోగా చెల్లిస్తే వారికి 25 శాతం రిబేట్ ఇస్తామన్నారు. ఎల్ఆర్ఎస్‌ను చెల్లిస్తే వెంటనే అనుమతులు లభిస్తాయని, భవనాలు నిర్మించుకోవచ్చని తెలిపారు. బుడగ జంగాల కాలనీని సందర్శించి, స్థానికంగా వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పురపాలిక కమిషనర్ దేవేందర్, మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతులు నీటి వృథాను అరికట్టాలి

వెల్దుర్తి, మార్చి 18: ఎండలు తీవ్రతరం అవుతున్నాయని, నీటి లభ్యత మేరకు పంటలకు నీరు పారబెట్టాలని వెల్దుర్తి, మాసాయిపేట మండలాల వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. మంగళవారం బొమ్మారంలో ఎండుతున్న పంటలను ఏఈవోలు ఝాన్సీ, రామశివరావు, ఏఈవోలు, రైతులతో కలిసి పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఎండలు అధికం కావడం, భూగర్భ జలాలు తగ్గిపోతుండడంతో, బోరుబావులు ఎత్తిపోతున్నాయన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండి పంటలను రక్షించుకోవాలన్నారు. పంటలకు చీడపీడలు సోకే ప్రమాదం ఉన్నదని, సూచనల మేరకు తగిన మందులు చల్లుకోవాలని తెలిపారు. ఏవోల వెంట ఏఈవోలు రేవతి, మజీద్, ఉత్తమ్, రజిత, రైతులు ఉన్నారు.

### పండ్ల సాగుపై రైతులకు అవగాహన

రామాయంపేట, మార్చి 18: పండ్ల తోటల సాగు, యాజమాన్య పద్ధతులను అలవర్చుకోవాలని ప్రముఖ శాస్త్రవేత్త హరికాంత్ తెలిపారు. మంగళవారం రామాయంపేటలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పండ్ల తోటలను సాగు చేసే రైతు వ్యవసాయ శాఖ సూచనలు, యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. చీడపీడలు, నీటి యాజమాన్య పద్ధతులను తెలుసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాస్త్రవేత్త సయ్యద్ అహ్మద్, ఏఈ రాజ్ నారాయణ, విస్తీరణ అధికారులు సాయికృష్ణ, ప్రవీణ్ ఉన్నారు.

### వ్యవసాయాధికారుల సలహాలు పాటించాలి

నిజాంపేట, మార్చి 18: పంటలకు వ్యాధులు సంక్రమిస్తే వాటి నివారణకు వ్యవసాయ అధికారులు సూచించిన మందులు వాడాలని ఏవో సోమలింగారెడ్డి సూచించారు. మంగళవారం నిజాంపేటలోని రైతు శ్రీధర్‌రెడ్డి సాగు చేస్తున్న వరి పంటను ఏవో పరిశీలించారు. పంటను రెక్కల పురుగు ఆశించడంతో వాటి నివారణకు ప్రొఫైనోఫాస్ మందును సైపెర‌మెట్రిన్‌తో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

## బ్రాహ్మణ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడిగా రాజేశ్వర్ శర్మ



నియామకపత్రం అందుకుంటున్న రాజేశ్వర్ శర్మ

తూప్రాన్, మార్చి 18: బ్రాహ్మణ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడిగా తూప్రాన్‌కు చెందిన శలాక రాజేశ్వర్ శర్మ ఎన్నికైనట్లు ఎన్నికల ప్రధాన అధికారి, దేవీ ఉపాసకులు సోమయాజుల రవీంద్ర శర్మ, సహాయ ఎన్నికల అధికారులు మధుశ్రీ శర్మ, డీజీ శ్రీనివాస శర్మ ప్రకటించారు. జిల్లా బ్రాహ్మణ సంఘం ఎన్నికలను మంగళవారం తూప్రాన్‌లోని దేవీ గార్డెన్స్‌లో నిర్వహించారు. 2025 నుంచి 2028 వరకు శలాక రాజేశ్వర్ శర్మ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగనున్నారు.

## ట్యాంకర్ ద్వారా పంట పొలానికి నీరు



చిన్నశంకరంపేటలో ఎండుముఖం పట్టిన వరి పంటకు ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తున్న రైతు బాగులు

చిన్నశంకరంపేట, మార్చి 18: ఎండుతున్న పంటలను కాపాడుకోవడం కోసం అన్నదాతలు నానా తంటాలు పడుతున్నాడు. వరి పంటకు ఓ రైతు మంగళవారం ట్యాంకర్ ద్వారా నీరు అందించారు. చిన్నశంకరంపేటకు చెందిన రైతు నిద్రబోయిన బాగులు తన నాలుగెకరాల పొలంలో వరి సాగు చేశాడు. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోరు నుంచి నీళ్లు సరిగ్గా రాక వేసిన పంట ఎండుముకం పట్టింది. దీంతో ఆ రైతు పంటను కాపాడుకోవడం కోసం రెండు ట్యాంకర్లతో పొట్టదశకు వచ్చిన వరికి నీళ్లు అందజేశారు.

# 300 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



చిన్నశంకరంపేటలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు



మనోహరాబాద్‌లో వివరాలను వెల్లడిస్తున్న అధికారులు, పట్టుబడిన లారీ

మనోహరాబాద్, మార్చి 18: పేదలకు అందాల్సిన పీడీఎస్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. అడ్డూ అదుపు లేకుండా అక్రమార్కులు పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వందల క్వింటాళ్ల కొద్ది రేషన్ బియ్యాన్ని జాతీయ రహదారి మీదుగా తరలించుకుపోతున్నారు. మనోహరాబాద్ మండలంలోని కూచారం జాతీయ రహదారిపై ఉన్న పంజాబీ దాబా వద్ద అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని మంగళవారం పట్టుకున్నట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం రోడ్డు నుంచి మహారాష్ట్రకు చెందిన లారీలో హైదరాబాద్ నుంచి తూప్రాన్ వైపు మనోహరాబాద్ మీదుగా పీడీఎస్ బియ్యంతో లారీ లోడుతో వెళ్తున్నది. అందులో 300 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న విషయం తెలుసుకుని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఆర్ఐ దీక్షిత్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ షేక్ మోహిత్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. లారీని, బియ్యాన్ని భద్రత నిమిత్తం తూప్రాన్ ఎంఎల్ఎస్‌కు తరలించినట్లు తెలిపారు.

### చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, మార్చి 18: మండలంలోని గవ్వలపల్లి చౌరస్తాలో వ్యాపారి శ్రీనివాస్ అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారని నమ్మదగిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేసి 25.70 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. వారి వెంట ఎస్సై నారాయణ , ఇన్‌స్పెక్టర్ తదితరులు ఉన్నారు.

## 30వ రోజుకు చేరుకున్న రిలేనిరాహారదీక్ష



రిలేనిరాహారదీక్షలో కూర్చున్న జేఏసీ నాయకులు

నర్సాపూర్,మార్చి18: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ప్యారానగర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న డంపింగ్‌యార్డుకు వ్యతిరేకంగా నర్సాపూర్‌లో చేపట్టిన రిలేనిరాహారదీక్ష మంగళవారం నాటికి 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని, డంపింగ్‌యార్డు నిర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 30 రోజులుగా నిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వరప్రసాద్, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్, దిగంబర్‌రావు పాల్గొన్నారు.

## సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయమూర్తి

మెదక్ అర్బన్, మార్చి 18: జిల్లా కేంద్రంలోని సబ్ జైలును న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి జితేందర్ మంగళవారం తనిఖీ చేశారు. ఖైదీల ఆరోగ్యం, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.

# పరీక్షల సమయంలో ఆందోళనకు గురికావద్దు



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న డీఈవో



చేగుంటలోని జడ్పీహెచ్ఎస్‌లో బహుమతుల అందజేత

చిన్నశంకరంపేట, మార్చి18: పరీక్షల సమయంలో విద్యార్థులు ఆందోళనకు గురికావద్దని డీఈవో రాధాకిషన్ సూచించారు. మంగళవారం మండలంలోని సూరారం జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హెచ్ఎం సాయిరెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

### విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

రాష్ట్రీయ గ్రామీణ, సాక్షరతా మిషన్ ద్వారా యు డైస్ ప్లస్ వెబ్‌పోర్టల్‌లో ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎం ఒకటో తరగతి విద్యార్థుల వివరాలను నమోదు చేసి వారికి బ్యాగులను మంగళవారం ఎంఈవో పుష్పవేణి అందించారు.

### భయాందోళనకు గురికాకుండా రాయాలి

పెద్దశంకరంపేట, మార్చి18: పెద్దశంకరంపేట మండలంలోని 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని ఎస్ఐ శంకర్ సూచించారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు 15 నిమిషాలు ముందుగా చేరుకోవాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున నీరు త్రాగుతూ సకాలంలో బోజనాలు చేసి అనారోగ్యానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్స్, ఎలక్ట్రికల్ పరికరాలు, వాచ్‌లు అనుమతి లేదన్నారు.ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన తెలిపారు.

### అల్లాదుర్గంలో..

అల్లాదుర్గం,మార్చి 18ః పదోతరగతి విద్యార్థులు భయాందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలని ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి అన్నారు.పది పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి 10 నిమిషాలు మందుగానే చేరకోవాలని సూచించారు.

### పదో తరగతి కీలకం

నర్సాపూర్, మార్చి 18: విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలకమైనదని, పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని ఎంఈవో తారాసింగ్ ఆకాంక్షించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హెచ్ఎం శ్రీశైలం, ఉపాధ్యాయులు మల్లయ్య, శ్రీనివాసరావు, శేఖర్, శివశంకర్, సీఆర్పీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు అలవర్చుకోవాలి

చేగుంట, మార్చి 18: చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో విద్యార్థులు ముందుండాలని ఎంఈవో నీరజ పేర్కొన్నారు. చేగుంట జడ్పీహెచ్ఎస్ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. జిల్లా వాలీబాల్ ఆసోసియేషన్ అధ్యక్షుడు పరంజ్యోతి, హెచ్ఎం రఘుపతి, రాజేశ్వర్, సుధాకర్‌రెడ్డి, చల్లా లక్ష్మణ్, భవాని, వెంకటేశ్, మనోహర్‌రావు, సురేందర్, రేఖ, శారద తదితరులున్నారు.

### క్రమశిక్షణతోనే ఉన్నత స్థానం

వెల్దుర్తి, మార్చి 18: ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో కష్టపడి చదివితే ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని మాసాయిపేట జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ధర్మపురి అన్నారు. పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కొప్పులపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జీవమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని అందజేశారు. మానేపల్లి పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

## ఫార్మాసిస్టులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

నర్సాపూర్, మార్చి 18: సర్టిఫికేషన్ కోర్సులతో ఫార్మాసిస్టులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ డ్రగ్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ పి.వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం నర్సాపూర్‌లోని వైపర్ కళాశాలలో ఎల్ఎస్ఎస్ఎస్ డీసీ, పీసీఐ వారు వైపర్ కళాశాలతో కలిసి 4 రోజుల పీఎంకేవీవై 4.0 రిజిష్టర్డ్ ఫార్మాసిస్టులకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ప్రారంభించారు. ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు ఈ శిక్షణ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మన ఫార్మాసిస్టులకు అందించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కె.రామాంజనేయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 5వ రోజుకు చేరిన మాదిగల నిరాహార దీక్ష



నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మెదక్, మార్చి 18 (నమస్తే తెలంగాణ): ఎస్సీల వర్గీకరణకు మాదిగలు చేసిన పోరాటం ఉద్యోగాల కోసం అని సక్రమంగా వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ నియామకాలు చేపడితే మాదిగలకు తీరని అన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజ్ పేర్కొన్నారు. మెదక్ రాందాస్ చౌరస్తాలో చేస్తున్న నిరాహార దీక్షలు మంగళవారం 5వ రోజుకు చేరాయి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము షేకులు, దండోల సామేల్, మస్కూరి వెంకటి మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పట్ల రమేశ్ మాదిగ, నాయకులు ప్రభాకర్, ప్రవీణ్, రవి, జిల్లా నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంపొందిచాలి



సైన్స్ ల్యాబ్‌లో విద్యార్థులు

వెల్దుర్తి, మార్చి 18: విద్యార్థుల్లో అభ్యాసనా సామర్థ్యాన్ని పెంపొందించడమే ట్విన్నింగ్ లక్ష్యమని ఎంఈవో యాదగిరి, వెల్దుర్తి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సాంబయ్య తెలిపారు. మంగళవారం కుకునూర్, యశ్వంతరావుపేట, మహ్మద్‌నగర్ తండా పాఠశాలలను సందర్శించారు. తరగతి గదులు, గ్రంథాలయం, సైన్స్‌ల్యాబ్‌ను పరిశీలించా రు. కుకునూర్ విద్యార్థులతో కలిసి పాఠ్యాంశాలపై చర్చించారు. మహ్మద్‌నగర్ తండాలో పట్టు పురుగుల పెంపకం కేంద్రాన్ని సందర్శించారు. పట్టు పురుగుల పెంపకం, వాటి లాభాలు, స్వయం ఉపాధిపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస్‌రావు, నర్సింహారెడ్డి, అర్చన, చార్లెస్, నవనీత, శైలజ, జయసుధ, వాణిశ్రీ, అమూల్య పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు తరలిస్తే కఠిన చర్యలు

చిలిపిచెడ్, మార్చి 18: గంజాయి, మత్తు పదార్థాలను తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్సై మిస్బోద్దీన్ తెలిపారు. మంగళవారం మండలంలోని చండూర్ చౌరస్తా వద్ద ప్రధాన రోడ్డులపై వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ వాహనాల్లో మత్తు పదార్థాలు తరలించవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది దేవీ సింగ్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా నదిలో కోళ్ల కళేబరాలు



మంజీరాలో కోళ్ల కళేబరాలు

పాపన్నపేట, మార్చి 18: మంజీరా నదిని కొంతమంది కలుషితం చేస్తున్నారని, ఇలాంటి వారిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మండలంలోని ఎల్లాపూర్, పేరూరు గ్రామాల మధ్య నుంచి మంజీరా ప్రవహించే చోట గుర్తుతెలియని వ్యక్తులు వైరస్ సోకి మృతి చెందిన వందలాది కోళ్ల కళేబరాలను నదిలో పారబోశారు. అవి కుళ్లిపోయి నది నీరు కలుషితమవుతున్నదని, పశువులు తాగడంతో అవి కూడా రోగాల బారిన పడే అవకాశం ఉన్నదని స్థానికులు మండిపడుతున్నారు. చేపలు కూడా చనిపోయే అవకాశం ఉన్నదని మత్స్యకారులు చెబుతున్నారు. చనిపోయిన కోళ్ల కలేబరాలను పారవేసిన కొద్ది దూరంలోనే మెదక్‌కు తాగునీటిని అందించే వాటర్ ప్లాంట్ ఉన్నది. సంబంధిత అధికారులు వెంటనే మంజీరాలో పారవేసిన కోళ్ల కళేబరాలను తీసివేయించాలని కోరుతున్నారు.

## చెరువులో పడిన మతిస్థిమితం లేని మహిళ

నిజాంపేట, మార్చి 18: నిజాంపేటకు చెందిన దండు చంద్రవ్వ మతిస్థిమితం లేని కారణంగా స్థానిక గడీం చెరువులో మంగళవారం పడిపోయింది. ఇది గమనించిన యువకుడు బక్కోళ్ల కుమార్ చెరువులో పడిన చంద్రవ్వను రక్షించాడు. వెంటనే 108కి సమాచారం అందించడంతో హుటాహుటిన చంద్రవ్వను చికిత్స నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సరైన సమయంలో చెరువులోకి దూకి ఓ ప్రాణాన్ని రక్షించిన యువకుడు కుమార్‌ను పలువురు అభినందించారు.

## పాన్‌మసాలా ప్యాకెట్లు పట్టివేత

తూప్రాన్, మార్చి 18: సరైన పత్రాలు లేకుండా, ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించకుండా పాన్‌మసాలా ప్యాకెట్లు తరలిస్తున్న డీసీఎం (కెఏ01ఎఎఫ్2391) వాహనాన్ని, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం రాత్రి తూప్రాన్ పోలీసులు అల్లాపూర్ టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా డీసీఎంలో 200 పాన్‌మసాలా సంచులను స్వాధీనం చేసుకుని అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ శివానందం తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మనోహరాబాద్, మార్చి 18: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాములు అన్నారు. మంగళవారం కాళ్లకల్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వీఎస్టీ పరిశ్రమ వారి సహకారంతో మల్లారెడ్డి దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ పురం నవనీతారవి ముదిరాజ్, ఎంపీడీవో కృష్ణమూర్తి, జిల్లా చైర్మన్ లయన్ రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర సభ్యుడు శ్రీనివాస్‌రావు, కార్యదర్శి సుభాష్‌చంద్రబోస్, వైస్ చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, కోశాధికారి శ్రీనివాస శర్మ, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, సతీశ్, సిబ్బంది పాల్గొన్నారు.